బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన పల్లయ్య

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కురువ పల్లయ్య

అయిజ, అక్టోబర్ 17 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు కురువ పల్లయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం హైదరా బాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వీ ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న కేటీఆర్‌ను కలి సిఅట్లు పల్లయ్య తెలిపారు. జిల్లాలోని కళాశాలల్లో బీఆర్ఎస్వీ కమిటీలు వేసి విద్యా వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్య ధోరణి విధానాన్ని ఎండగ ట్టాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసే విధంగా విద్యార్థులతో కలిసి పోరాటం చేసే విధంగా ప్రణా ళికలు రూపొందించుకోవాలని కేటీఆర్ సూచించినట్లు పేర్కొన్నారు. విద్యావ్యవస్థ బలో పేతంతోపాటు బీఆర్ఎస్వీని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బలోపేతం చేయాలని కోరినట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే విద్యార్థి నాయకులకు రాబోయే రోజుల్లో సముచితస్థానం కల్పించనున్నట్లు కేటీఆర్ స్పష్టం చేసినట్లు పల్లయ్య పేర్కొన్నారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన ప్రతినిధుల సమావేశానికి జిల్లా నుంచి భరత్, మాజ్, చిన్న, రెహమాన్, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతో ఏదైనా సాధించొచ్చు

- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 17: ఐకమత్యంతో ముందుకుసాగితే ఏదైనా సాధించొచ్చని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మామిడిమాడ గ్రామంలో నిర్మించిన ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి స్థలాన్ని ఇచ్చిన రాజేందర్‌రెడ్డి ఆయన సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ భవన నిర్మాణానికి గతంలో తనవంతు సాయంగా రూ.4.50ల క్షలు అంద జేశానని, తనకు అవకాశం వస్తే మరో రూ.10ల క్షలు ఇవ్వడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు, యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట వేశాడని, విదేశీ విద్యకు కూడా ప్రోత్స హకాలు కల్పించి అనేక మంది విద్యార్థులు విదేశాలకు వెళ్లి చదువుకునేం దుకు తోడ్పాటునిచ్చారని గుర్తుచేశారు. తన హయంలో నియోజకవర్గంలోని నామినెట్ పోస్టుల్లో ఎక్కువ శాతం బడుగు బల హీన వర్గాలకే కేటాయించడం జరిగిందన్నారు. పోరాటయోధుడు పండుగ సాయన్న నిజాంకాలంలో ప్రజలకు మేలు చేసేం దుకు ఎన్నో పోరాటాలు చేశారని, అన్నివర్గాల ప్రజల కోసం తాను పోరాటం చేశాడని గుర్తుచేశారు. అనంతరం పర్వతాపూర్ గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నిర్మలా సుదర్శనాచారి కుమారుడు ఇటీవల మృతిచెందిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృష్ణానాయక్, జెడ్పీటీసీ సామ్యానాయక్, పార్టీ మండలాధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య, ముదిరాజ్ మండల సంఘం నాయకులు సాయిలు, కృష్ణయ్య, ఆంజనేయులు, సుల్తాన్, రంగారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, గొడుగు సత్యం, బుచ్చిబాబుగౌడ్, శరత్, ఆంజనేయులుగౌడ్, మన్నెం గౌడ్, వెంకటేశ్, వెంకటయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ కృష్ణానాయక్

పోలీసుల అత్యుత్సాహంతో విద్యార్థి జైలుపాలు

- బీఆర్ఎస్ నాయకుల ఆరోపణ

ఖిల్లా ఘణపురం, అక్టోబర్ 17 : ఎంబీబీఎస్‌లో సీటు సాధించాలనే పట్టుదలతో కోచింగ్ తీసుకుంటున్న 19 ఏండ్ల విద్యార్థిపై పోలీసులు అత్యుత్సా హం ప్రదర్శించి జైలు పాలు చేసినట్లు మాజీ ఎంపీపీ కృష్ణానాయక్, జెడ్పీటీసీ సామ్యానాయక్ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల మానాజీపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సతీశ్‌ను అదే గ్రామానికి చెందిన ఆంజనేయులు, బాలరాజు ఇద్దరు కలిసి కర్రలతో విచక్షణరహితంగా కొట్టారు. ఆయనకు తీవ్ర గాయాలు కావడం చాలా బాధాకర మైన విషయమని అటువంటి వారిని అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. అంతేకానీ అభంశుభం ఎరుగని విద్యార్థి ఆంజనేయులు కుమారుడు పృథ్వీరాజ్‌ను అక్రమంగా అరెస్ట్ చేసి మూడురోజులపాటు పోలీస్‌స్టేషన్‌లో ఉంచి విద్యార్థిని భయంభ్రాంతులకు గురిచేసి తాను కూడా సతీశ్‌ను కొట్టడంలో ఉన్నాడని బెదిరించడంతో ఏమి చేయాలో తోచక విద్యార్థి పోలీసుల ముందు చేయని నేరాన్ని ఒప్పుకోవడంతో ఏ3గా కేసులో చేర్చి రిమాండ్‌కు తరలించారని ఇది ఎంతవరకు సమంజసమని ఎస్సై సురేశ్‌గౌడ్‌ను ప్రశ్నించారు. నిజమైన నిందితులను గుర్తించి వారిపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలన్నారు. మాజీ సర్పంచ్ సతీశ్ ఎమ్మెల్యే మేఘా రెడ్డి స్నేహితుడు అయినంత మా త్రాన అక్రమ కేసులు పెట్టి అక్కడ లేని విద్యార్థి పేరు చేర్చడం పోలీసుల అత్యుత్సాహమేనన్నారు. ఈ విషయాన్ని ఎస్పీ, డీఐజీలకు ఫిర్యాదు చేస్తామన్నారు. పార్టీలక తీతంగా అధికారులు పనిచేయాలే తప్పా అధికార పార్టీలకు కొమ్ము కాయవద్దన్నారు. విద్యార్థికి సరైన న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య, నాయకులు మన్నెం గౌడ్, ఆంజనేయులు గౌడ్, క్యామ వెంకటేశ్, బుచ్చిబాబు గౌడ్, రామకృష్ణగౌడ్, శర త్‌కుమార్, రాజ్‌కుమార్, ఆంజల్‌రెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

చట్టానికి లోబడే దర్యాప్తు : ఎస్సై సురేశ్‌గౌడ్

చట్టానికి లోబడి ఈ కేసును విచారణ చేశామని ఇందులో ఏ3గా పృథ్వీరాజ్ ఉన్నాడని అందుకే అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచామని, కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించాలని ఎస్సై తెలిపారు. ఈ కేసులో ఎలాంటి రాజ కీయ ఒత్తిడి కానీ, అత్యుత్సాహంగా ప్రవర్తించలేదని ఆయన పేర్కొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

- ఏడుగురిపై కేసు నమోదు

మానవపాడు, అక్టోబర్ 17 : గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని ఒక చోట చేర్చి ఇతర ప్రాంతాల్లో విక్రయించేం దుకు బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిని పట్టుకొన్నట్లు ఎస్సై చంద్రకాంత్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం గురువారం మండలంలోని జల్లా పురం గ్రామానికి చెందిన ఎరుకల రవి 16 క్వింటాళ్లు, 32 సంచులు, పోతులపాడు గ్రామానికి చెందిన కాశీం దగ్గర క్వింటాళ్లు 14 సంచుల బియ్యాన్ని పెబ్బేరు పట్ట ణానికి చెందిన విజయ్, శివ, వెంకట్రాములు, కృష్ణయ్యలు కొనుగోలు చేసి మినీ డీసీఎంలో తరలిస్తుండగా పోలీసులు పెట్టుకున్నట్లు తెలిపారు. బియ్యం అమ్మిన కాశీం, ఎరుకుల రవితోపాటు డ్రైవర్ సురేందర్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ బ్రహ్మయ్య ఫిర్యాదు చేయగా ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య

పెద్దమందడి, అక్టోబర్ 17: కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకుంటున్న ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. ఎస్సై యుగంధర్ రెడ్డి కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన గొల్ల చిట్టన్న(45) కడుపునొప్పి భరించలేక బుధవారం రాత్రి 11గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోయి గ్రామ శివారులో ఉన్న ఈద్గా వద్ద చెట్టుకు ఉరేసుకున్నాడన్నారు. విషయం తెలుసుకొని ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య గతేడాదిలో మృతిచెందిందని, మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

రామన్‌పాడ్ కాల్వలో గుర్తు తెలియని శవం లభ్యం

ఆత్మకూరు, అక్టోబర్ 17: రామన్‌పాడ్ రిజర్వాయర్‌కు అనుసంధానమైన సూపర్ కెనాల్ గేట్ల వద్ద గురువారం గుర్తు తెలియని మగ వ్యక్తి శవం లభ్యమైంది. చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులు గుర్తించి మేడెపల్లి గ్రామ కార్యదర్శి శిరీషరెడ్డికి సమాచార మివ్వగా ఆమె పోలీసులకు సమాచారమిచ్చారు. ఎస్సై నరేందర్ నేతృత్వంలో పోలీసులు కాల్వ వద్దకు చేరుకొని మృతదేహాన్ని ఒడ్డుకు తీశారు. రెండు, మూడు రోజులుగా నీటిలో ఉన్నట్లు ముఖం గుర్తుపట్ట లేని విధంగా ఏర్పడింది. పోలీసుల సమాచారం మేరకు మృతుడు 35 నుంచి 45 ఏండ్ల వయస్సు ఉండవచ్చని, ముదురు ఆకుపచ్చ రంగు టీషర్టు, ముదురు ఆకుపచ్చ ఫుల్ డ్రాయర్, ఆకుపచ్చ రంగు గల ఫుల్ డిజైన్ గల్ల పంచ, కుడి చేతికి పసుపు రంగు దారం కల్గి ఉన్నది. ఎగువ ప్రాంతం నుంచి నీటి ప్రవాహానికి కొట్టుకవచ్చినట్లు పోలీసులు చెబుతున్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

ధరూరు, అక్టోబర్ 17 : కాలకృత్యాలు తీర్చుకోవడానికి చెరువు వద్దకు వెళ్లి అందులో పడి వ్యక్తి మృతిచెందిన ఘటన మండలకేంద్రంలో చోటుచేసుకున్నది. ఎస్సై అబ్దుల్ షుకూర్ కథనం ప్రకారం మక్తల్‌కు చెందిన వెంకటేశ్ మండల కేంద్రంలోని బీసీఎ ఫుడ్ కాంప్లెక్స్‌లో కేర్ టేకర్‌గా పనిచేస్తుండేవాడు. ఈక్రమంలో మంగళవారం అతను కనిపించక పోవడంతో బుధవారం వరకు వెతికినా అతని ఆచూకీ లభించలేదు. అయితే గురువారం చెరువు లో మృతదేహం కని పించగా స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృత దేహాన్ని బయ టికి తీసి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలున్నట్లు తెలిపారు.

పండుగ వాతావరణంలో గ్రంథాలయాలను ప్రారంభిస్తాం

- ఆబ్కారీ, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

వనపర్తి టౌన్, అక్టోబర్ 17 : జిల్లాలోని ప్రతి మండల కేంద్రం, గ్రామాల్లో గ్రంథాల యాలను పండుగ వాతావరణంలో ప్రారంభిస్తామని ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్‌గా గోవర్ధన్‌సాగర్ ప్రమాణస్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రంథాల యాల పండుగ వాతావరణంలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అందుకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి గ్రంథాలయంలో తెలుగు, ఆంగ్ల పత్రికల తోపాటు పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ చదువులపరిగా పేరుగాంచిన వనపర్తి జిల్లాలో విద్యార్థులు ఉద్యోగ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి గ్రంథాల యాలు తోడ్పడతాయని, వాటి బలో షేతానికి తాము కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే రూ.కోటి మంజూరు చేశామని మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని గ్రంథాలయ చైర్మన్‌ను ఆదేశించారు. అనంతరం గ్రంథాలయ సంస్థ నూతన జిల్లా చైర్మన్ గోవర్ధన్‌సాగర్ మాట్లాడుతూ మనిషి మనోవిజ్ఞానానికి గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని నల్ల చెరువులో మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి 70 వేల చేప పిల్లలను వదిలారు. అంతకుముందు మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కృష్ణ, జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి మనోజ్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దర్గాకు రూ.కోటి నిధులు మంజూరు చేస్తా

పాన్‌గల్,అక్టోబర్17: మండల కేంద్రంలోని భార షాహిబ్ దర్గాలో మౌలిక వసతుల కల్పనకు రూ. కోటి నిధులు మంజూరు చేస్తానని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మండలకేంద్రంలో భార షాహీద్ దర్గాలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో మంత్రి జూపల్లి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెద్దుల్లా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రవి, నాయకులు రాముయాదవ్, బ్రహ్మం, భాస్కర్‌యాదవ్, సింగోటం, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

దివ్యజ్ఞానంతో రామాయణాన్ని రచించిన వ్యక్తి

- కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే బండ్ల

ఎస్పీ కార్యాలయంలో సిబ్బందితో కలిసి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ

గద్వాల,అక్టోబర్ 17 : దివ్య జ్ఞానంతో రామాయణ మహాకావ్యాన్ని రచించి ప్రపంచానికి అందించిన వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి సూచించారు. గురువారం కలెక్ట రేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించగా కలెక్టర్,ఎమ్మెల్యేలు పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, అధికారులు రమేశ్‌బాబు, వాల్మీకి సంఘం నాయకులు గట్టుతిమ్మప్ప, మురళి, ఆంజనేయులు, మధుసూదన్ బాబు నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో..

ఆదికవి వాల్మీకి మహర్షి జయం తి పురస్కరిం చుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాల్మీకి చిత్రపటానికి ఎస్పీ శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సాయుధ దళ డీఎస్పీ నరేందర్ రావుతో పాటు సతీశ్, రాజు, వెంకటేశ్, హరిఫ్ పాల్గొన్నారు.

లక్ష్యంతో ముందుకు సాగాలి : కలెక్టర్

గట్టు, అక్టోబర్ 17 : ఇప్పుడున్న లక్ష్యాన్నే కొనసాగిస్తూ చదువుల్లో మరింత రాణిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించడం గొప్ప విషయంకాదని కలెక్టర్ సంతోష్ వైద్య విద్యార్థులకు హితవు పలికారు. ప్రభుత్వ వైద్యకళాశాలల్లో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన గట్టు మండల విద్యార్థులు సోహెల్, ఝాన్సీరాణి, గట్టు సాయి స్ఫూర్తి, కుర్వ కుమార్, గట్టు గురుకుల విద్యార్థులు సానియా బైటీ, అక్షయలు మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో గురువారం కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను అభినందించారు. గద్వాల ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఈనెల 21వ తేదీన ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

కలెక్టరేట్‌లో కలెక్టర్‌తో కలిసి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండ్ల

విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

గద్వాల, అక్టోబర్ 17 : నీట్ ఫలితాల్లో గట్టు మండలానికి చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంబీబీఎస్‌లో సీటు సాధించడంతో వారిని గురువారం ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది విద్యార్థులు సీట్లు సాధించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మురళి నాయకులు గడ్డంకృష్ణారెడ్డి, జంబు రామన్‌గౌడ్, విజయ్, రాజశేఖర్, ఆంజనేయులు, గోపి, మధుసూదన్‌రెడ్డి, హన్మంతురెడ్డి, రమేశ్‌నాయుడు పాల్గొన్నారు.

వాల్మీకి జీవితం భావితరాలకు ఆదర్శం

వనపర్తి టౌన్, అక్టోబర్ 17: రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జీవన విధానం భావితరాలకు ఆదర్శనీయమని కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. గురువారం వాల్మీకి జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ నిర్వహించిన వేడుకల్లో వారు పాల్గొని వాల్మీకి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మేఘా రెడ్డిఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఉద్యోగ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పించారు.

విగ్రహ నిర్మాణానికి భూమిపూజ

జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద చౌరస్తాలో వాల్మీకి మహర్షి విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్ర తి ధులు, కౌన్సిలర్లు, ఉద్యోగ ప్రజా సంఘాల నాయకులు రాజారాంప్రకాశ్, గిరిరాజయ్య, నాయకంటి నర్సిం హుళ్ళు, నాగరాజు, బాలస్వామి, దేవన్న యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ యాదవ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ పాకనాటి కృష్ణ, కౌన్సిలర్లు, వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో వాల్మీకి మహర్షి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

సెంట్రల్ మెడిసిన్ స్టోర్ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

సెంట్రల్ మెడిసిన్ స్టోర్ భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

వనపర్తి టౌన్, అక్టోబర్ 17: నూతనంగా నిర్మించిన వనపర్తి సెంట్రల్ మెడిసిన్ స్టోర్ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం ఉదయం మర్రికుంట మెడికల్ కళాశాల వద్ద రూ.2.6కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన సెంట్రల్ మెడిసిన్ స్టోర్ భవనాన్ని అదనపు కలెక్టర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. భవనాన్ని వినియోగంలోకి తీసుకరాకపోవడంపై కాంట్రాక్టర్‌ను ప్రశ్నించగా పనులు పూర్తయినప్పటికీ రోడ్డు మార్గం సరిగ్గా లేనందున పెండింగ్‌లో ఉంచినట్లు చెప్పారు. ప్రజలకు వినియోగంలోకి రావాల్సిన మందులు మహబూబ్‌నగర్ జిల్లాకు వెళ్లి అక్కడి నుంచి వనపర్తికి తీసుకురావడానికి ఆలస్యమవుతుందని, రోడ్డుకు అవసర మైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని పదిరోజుల్లో వినియోగంలోకి తీసుకురావాలన్నారు. అంతకుముందు ఎస్టీవో కార్యాలయం వద్ద ఉన్న మందుల నిల్వ కేంద్రాన్ని, వాటి గడువు తేదీలను పరిశీలించారు. పాత భవనాన్ని తొలగించి క్షయవ్యాధి నూతన భవనాన్ని నిర్మించాలని డీఈలను ఆదేశించారు. అనంతరం బాలసదన్ మౌలిక వసతులను పరిశీలించారు. కలెక్టర్ వెంట సహాయ డీఎం హెచ్‌వో సాయినాథ్, సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ, తదితరులు ఉన్నారు.

పనులు వేగవంతం చేయాలి..

రోడ్డు భవనాల శాఖ ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ ఇంజినీర్లకు సమీక్ష నిర్వహించారు. మదనాపురం వంతెన పనులు పూర్తిచేయాలని, పాలిటెక్నిక్ కళాశాల వసతి గృహాల మరమ్మతు పనులు పూర్తిచే యాలని, బైపాస్ రోడ్డుకు కావాల్సిన 8కిలో మీటర్ల భూసేకరణ గూగుల్ ఎర్త్ ద్వారా పరిశీలించారు. పట్ట ణంలో రోడ్ల విస్తరణ, ఖిల్లాఘణపురం, పెబ్బేరు, పాన్‌గల్ రోడ్డు విస్తరణ పనులపై సమీక్షించారు. సమా వేశంలో ఆర్‌అండ్‌బీ ఇంజినీర్ అధికారి దేశ్యానాయక్, డీఈ సీతారామస్వామి, కమిషనర్ పూర్ణచందర్, తా సీల్దార్ కిషన్‌నాయక్ ఉన్నారు.

బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కేసులను నమోదు చేయాలి

బాల్య వివా హాలను ప్రోత్స హిం చడం, బాలలను పనిలో పెట్టుకుని కార్మికులుగా మార్చేం దుకు పాల్పడేవారిపై తప్పనిసరిగా చర్యలు తీసు కోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వ హించారు. బాల్య వివాహాలకు బాధ్యు లైన ప్రతిఒక్కరిపై కేసులు నమోదు చేయాలని, గ్రామ స్థాయి బాలల సంరక్షణ కమిటీలు, మండల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి బలోపేతం చేయాలన్నారు. అక్టోబర్ చివరి వారంలో చైల్డ్ మ్యారేజ్ ప్రివెన్షన్ వీక్ సందర్భంగా అవగా హన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా నవంబర్ మాసాన్ని దత్తత మాసంగా ప్రకటించినట్లు ఆయన చెప్పారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, సీడీపీవో రాంబాబు, సురేందర్, ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, సఖి నిర్వాహకురాలు కవిత ఉన్నారు.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలి

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే మహిళా శక్తి కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. గురువారం ఆయన బ్యాంకర్లు, మెప్మా అధికారులతో మహిళా శక్తి పథకం యూనిట్ల లక్ష్యం, బ్యాంకు లింకేజీ అంశాలపై సమీక్ష నిర్వహించారు. మహిళా శక్తి కార్యక్రమంలో 13రకాల యూనిట్ల గ్రౌండింగ్ వంద శాతం పూర్తయ్యేలా అధికారులు కృషి చేయాలని సంబంధిత బ్యాంక్ అధికారుల సహకారంతో గ్రూపు, వ్యక్తిగత యూనిట్లు మంజూరు చేయించి లక్ష్యాన్ని పూర్తిచే యాలన్నారు. బ్యాంకర్లు జాప్యం లేకుండా వివిధాగా రుణాలు అందించాలన్నారు. సమా వేశంలో జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ బాలరాజు, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, అధికారులు పాల్గొన్నారు.

సెంట్రల్ మెడిసిన్ స్టోర్ భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

- చిత్రపటాలు, విగ్రహాలకు నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు

అయిజ రూరల్ : బింగిదొడ్డిలో శోభాయాత్ర నిర్వహిస్తున్న వాల్మీకులు

ఎర్రవల్లి మండలంలోని పదోపటాలంలో వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమాండెంట్ సాంబయ్య

నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, అక్టోబర్ 17 : జోగుళాంబ గద్వాల ,వనపర్తి జిల్లాల్లో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను వాల్మీకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాల్లో ఘనంగా శోభా యాత్ర నిర్వహించారు. మల్దకల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన వాల్మీకి ఆలయాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ప్రారంభించి మహర్షి విగ్రహ పునఃప్రతిష్ఠలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కేటీదొడ్డి మండలంలో నందిన్నెలో నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే బండ్ల మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకుడు బాసు హన్మంతు మల్దకల్, ధరూర్, కేటీదొడ్డి మండలాల్లో నిర్వహించిన వాల్మీకి మహర్షికి జయంతి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధరూరు మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర